కృష్ణంరాజు సమర్పించు
మనవూరి పాండవులు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకుడు
బాపు

మనవూరి పాండవులు

(కథా సంగ్రహం)

అనగనగా ఓ వూరు. ఆ వూరు ఓ పెద్ద దొరగారి హయాంలో, ఏలుబడిలో, ఏకచ్ఛత్రాధిపత్యంగా సాగిపోతున్నది. దుర్యోధనుడిలాంటి ఆ దొరగారికి శకునిలాంటి ఓ కన్నప్ప వున్నాడు, ఈయన సలహాలతో ఆయన తన పలుకుబడితో అడ్డూ ఆపూ లేకుండా ఊరంతటినీ తనగుప్పెట్లో పెట్టుకున్నాడు. తన మాటే శాసనంగా, ఆజ్ఞ పాలనగా, తిరుగులేని విధంగా బ్రతుకుతున్నాడు.

ఇంతటి మొనగాడుకి పాండవుల్లాంటి అయిదుగురు యువకులు ఆ గ్రామంలో పక్కలో బల్లెంలా తయారయ్యారు. దొరచేసే అన్యాయాల మీద తిరుగుబాటు చేశారు. ఆ అయిదుగురికి వత్తాసుగా - ఆ దొరగారి అన్యాయాలకు బలిఅయిన ఆయన తమ్ముడు చిన్నదొర నిలిచాడు.

చిన్నదొర అండతో పేట్రేగి పోయిన పాండవులపై నిప్పులవర్షం కురిపించారు దొరగాడు. కన్నప్పతో సంప్రతింపులు జరిపాడు. ఎన్ని ఆలోచనలు చేసినా ఆ ఆలోచనలకు ఏదో ప్రతిబంధకం ఎదురవుతూనే వున్నది.

ఏనుగులాంటి తనను ఎలుక పిల్లల్లాంటి అయిదుగురు కుర్రవాళ్ళు ఎదిరించి, ఆ వూళ్ళో బ్రతకడమే! పెద్దదొరగారు ఆలోచనలతో కాలి పోయాడు. కసితో వారిని మసి చెయ్యాలనుకున్నాడు.

మంచికన్న చెడుకి ఎప్పుడూ బలం ఎక్కువుంటుంది. అయితే ఆ మంచి తిరగబడినప్పుడు. అయిదువేళ్ళు కలిసున్నప్పుడు ఆ చేతి దెబ్బ గట్టిది. పిలికిలి బిగించారు. పిడుగులు కురిపించారు.

ఆ అయిదుగురూ గడ్డిపరకల్లాంటి వాళ్ళయినా, చిన్నదొర గట్టిగా పేనితే మోకు అయి, ఆ మోకు తాడుతో గట్టిగా కట్టిపడేసి అంతటి మొన గాణ్ణీ బందీ చేశారు.

సహజమైన గ్రామీణ వాతావరణంలో రసవత్తరంగా రూపు దిద్దుకున్న "మనవూరి పాండవులు" పూర్తి విశేషాలు వెండి తెరపై చూడండి!

.... పాటలు ....

పాట 1 — రచన : శ్రీ కొసరాజు

పాడినవారు : జి. ఆనంద్ అండ్ కోరస్

కదిలిందయో రథము - కదిలిందయో
దొరగారు చెయ్యేస్తే కదిలిందయ్యా ....
పాపిష్టివాళ్ళ గుండె పగిలిందయ్యో -
పుణ్యాత్ముల పంట పండిందయ్యో - ॥కదిలిందయో॥
నల్లా నల్లని ఓ గోపాలుడా - గోపెమ్మలతో ఆడు భూపాలుడు
గోవిందా .... గోపాల
గోవింద .... గోపాల
గోవిందా .... గోవింద
చీరలు ఒలిచిన వాడా - సొమ్ములు దోచిన వాడా
రాసలీల లోన దేలు మోసగాడా
రకరకాల మాయదారి వేషగాడా ॥కదిలిందయో॥

మేళాలు తాళాలు మోగాయీ
తిరణాల సంబరాలు సాగాయీ
అవతార పురుషుడు - ఆప్పాట రాయుడు
యింటింటికీ తానే వస్తున్నాడు
కోరుకున్న వరాలు తెస్తున్నాడు ॥కదిలిందయో॥
హరిల్లో రంగ హరి హరి హరి
చెయ్యి వెయ్యటం మీ వంతు
చేరి లాగడం మా వంతు
పొలాలు దున్నుట మా వంతు
పలావు మెక్కుట మీ వంతు
బక్క చిక్కడం మా వంతు

బలిసి తిరగడం మీ వంతు
కూడబెట్టం మా వంతు
కొల్లగొట్టడం మీ వంతు
సేవలు చేయ్యడం మా వంతు - మాకు
దోవ జూపడం దొరవంతు - గోవిందా ... గోవింద

పాట 2 రచన శ్రీ ఆరుద్ర

పాడినవారు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సిత్రాలు సేయరో శివుడో శివుడో
శివమెత్తి పాడరో నరుడో నరుడా
నువ్ సిందేసి ఆడరోయ్ నరుడో నరుడా -
అండ పిండ బెమ్మాండమంతా శివుడే శివుడే
అందులోన - నలిగేది అయ్యో నరుడే నరుడే
ఏపకాయకన్న ఇసం ఎర్రి పుచ్చకాయరా -
పాడు బుద్ది దొరగోరు పాముకన్న ఇసమురా
నమ్మించే దగాకోరు నాభికన్న ఇసమురా
ఇన్ని ఇసాల్ దిగమింగే ఎర్రోడే గొప్పరా ॥సిత్రాలు॥
కాని పనులు సేసినోడు బూమి నేలుతున్నాడూ
మంచి బుద్దులున్నోళ్లో మట్టి కరుస్తున్నారు -
నిన్నే బుకాయించినోణ్ణి సీమైనా కుట్టదేం ?
శివుడో - నిన్నే -
మతిపోయిన పిచ్చితల్లి - మాదివరికే పట్టదేం -
సిత్రం .... సిత్రాలు సెయ్యరో ....

పాట 3 రచన . శ్రీ కొసరాజు

పాడినవారు : జి. ఆనంద్ అండ్ శైలజ

నల్లా నల్లని మబ్బులోని లగ్గో పిల్లా
తెల్లా తెల్లని చందమామ లగ్గో పిల్లా -

అతడు : కొప్పులోని మల్లెపూలు - ఘుమ ఘుమ లాడుతుంటె
చేతినున్న చిట్టిగాజులు - ఘల్లు ఘల్లు మంటూంటే - అబ్బబ్బ
నీ ఒళ్లు ఝల్లు ఝల్లు మన్నాదే .... ॥నల్లా॥

ఆమె : మంచినీళ్ళ బావికాడ లగ్గో మాఁవాఁ
మాటా మాటా కలిసింది లగ్గో మాఁవాఁ
సింగపూరు రంగుచీర - మోహమాను యిస్తావా ?
కాపవరం సంతనుంచీ - కడియాలు తెస్తావా ? ॥మంచినీళ్ళ॥

అతడు : మొవ్వాకు చీర బెడత - ముక్కుమీద ముద్దెడత
కాపవరం ఓటీలు కాడ - కాఫి నీల్లు తాపిస్తా
దొరగారు మా దొరగారు సఁయ్యంటె
సరదాలు తీరుస్తా -

ఆమె : ఛీ ఛో మీ దొర పేరు వింటూవుంటే ఒల్లు మంటా
సరదాలు సరసాలు ఒద్దు పొమ్మంట

సాకి : నువ్వే నా దొరవంటా - నివ్వే కళ్ళకద్దుకుంట -

అతడు : అల్లా అల్లా నువ్వుంటే సిగ్గో పిల్లా -
ఇల్లా ఇల్లా ఎత్తుకుంటా లగ్గో పిల్లా -
ఓసి లగ్గో పిల్లా ....

పాట 4

రచన : శ్రీ ఆరుద్ర

పాడినది : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఒరే - ఒరే పిచ్చిసన్నాసీ - ఒరే పిరికి సన్నాసీ -
ఇలా చూడు ఇలా చూడు ఇటుకేసి -
ఉన్నవూరు కన్నతల్లి ఒరే ఒరే మరవకురా
నమ్ముకున్న సొంతవూరు వెన్నులోన పొడవకురా -
ముక్కుమీద కోపంతో - ముక్కు కోసుకుంటారా
ఏలుమీద కురుపుందని కాలు కోసుకుంటారా ?
ఆవేశం నీ తెలివిని చంపుతుందిరా -

[illegible]
ఒరే కుర్రసన్నాసీ – చూసుకో ఒక్కసారి నీకేసి
ఈ నీరు ఈ గాలి ఈ నేలా నీదిరా –
ఊరిలోని ప్రతి ఒకరూ నీ సుట్టం నేస్తంరా –
ఆశపెట్టుకునోళ్ళకు అన్యాయం సెయ్యకురా
అన్యాయం సేసినోడి ఆటలు కట్టించరా –
మమత తెంచుకున్న వోడు – మడిసి కాదురా –
మడిసైతే దేనికైనా జడిసిపోడురా –
అయిదు వేళ్ళు కలిసున్న చేతిదెబ్బ గట్టిదిరా –
పిడికిలి బిగించరా –
పిడుగులు కురిపించరా –
రా .... రారా ... రా ...

పాట 5

రచన, శ్రీ ఆరుద్ర

పాడినది, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జి. ఆనంద్
ఎం. రామారావు

పాండవులు పాండవులు తుమ్మెదా
మనవూరి పాండవులు తుమ్మెదా –
బలమున్న వోణ్ణని మదమెక్కి నోడికి
పాటాలు చెప్తారే తుమ్మెదా – అణ్ణి
పాతి పెట్టేస్తారె తుమ్మెదా .... ॥పాండవులు॥

తుమ్మెదా హాచ్
చచ్చు పీనుగ వీడు బతికున్న వోళ్ళను
చంపుతున్నాడే తుమ్మెదా – చావ
చంపుతున్నాడే తుమ్మెదా –
శకుని మామె వీడు శకుని పక్షిగాడు
మోసెయ్... మోసెయ్ తుమ్మెదా – కనెక్షన్
తీసెయ్... తీసెయ్ తుమ్మెదా .... ॥పాండవులు॥

ఒక్క చక్కనివాడు ఒక్కడ అయితే
పగ తీర్చుకోలేడు తుమ్మెదా - కాలు
నిలదొక్కుకోలేడు తుమ్మెదా -
అన్నదమ్ములాగ అయిదుగురు ఒకటైతే
టాపు లేపేసారు తుమ్మెదా
పీపు సాపు చేస్తారె తుమ్మెదా - ॥పాండవులు॥

జమ్మి చెట్టుమీద దాచిన బాణాలూ
నెమ్మదిగ తెచ్చారె తెమ్మెదా - అతి
నెమ్మదిగ తెచ్చారె తుమ్మెదా -
రిమ్మ రేగిన దొరను గుమ్మాన నిలబెట్టి
కుమ్మి పారేస్తారే తుమ్మెదా - వాణ్ణి
దుమ్ము చేసేస్తారు తుమ్మెదా -

పాట 6 రచన : శ్రీ ఆరుద్ర

పాడినది : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఎండలో ప్రజలంతా ఎండిపోతున్నారు -
పండు వెన్నెల్లో దొర పండుతున్నాడేమో -
రత్తాలు కూతురా -
రమణి రంగసాని
దయచేయమని చెప్పవే
దొరగోరిని దయచేయమని చెప్పవే -

పాట 7 రచన శ్రీ ఆరుద్ర

పాడినది · ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

మంచికి చెడ్డకి పోరాటం -
మల్లా ఇదిగో ఆరంభం
దుండగీడు ఆ హిరణ్యకశిపుని
చెండాడునురా నరసింగం

చీల్చి చెండాడునురా నరసింగం
అరణ్యవాసం చేసేవాళ్ళు
తిరిగి ఇంటికి వస్తారు
అప్పుడు రాజు, శకుని, గిరుని వాళ్ళు
తుడిచి పెట్టుకుని పోతారు
గడ్డి పరకలు అయిదే అయినా
గట్టిగ పేనితే మోకురా
మోకు తాడుతో కట్టి పడేస్తే
మొనగాడైనా బందీరా ॥మంచి॥
గుప్పిటిలోన ఎన్నాళ్ళు
నిప్పులు నువ్వు మూస్తావు
బోనులోనికి ఎన్నాళ్ళు
పులులను నువ్వు తోస్తావు
ఘీంకరించెరో గున్న ఏనుగు
జూలు దులుపెరో పోతు సింగము
పంజా విప్పి పయన పడిందో
పటా పంచలై పోతాడు ॥మంచి॥
కారు మబ్బులే మూయవా
కుండపోతగా కురవవా
కూకటి వేళ్ళు కదలవా
నరుడే కదిలి నటరాజై
నాట్యం చేసే ఆ రోజు
మూడో కన్ను తెరిచాడంటే
బూడిదపాలై పోతావు — ॥మంచి॥

పాట 8

రచన : ఆరుద్ర

పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం,
ఎం. రామారావు, జి. ఆనంద్

జండాపై కపిరాజూ
గండర గండా లేవరా
చేతిలో ఉన్నది గదరా
చెక చెక చెక చెక పదరా

ధర్మన్న శాంతం అంటాడు – శాంతం శాంతం శాంతం
భీమన్న తంతాం అంటాడు – తంతాం తంతాం తంతాం
గాండీవి పంతం అంటాడు – పంతం పంతం పంతం
కవలలూ రగతం చూస్తారు – రగతం రగతం రగతం

భళానోయి భాయి తమ్ముడా –
లడాయి మొదలాయె తమ్ముడా
చెంప ఛెడేలనిపించు తమ్ముడా ॥జండా॥

అయిదుగురి కయిదూళ్ళక్కర్లేదూ
ఉన్నవూరు చల్లగుంటె చాలు
తొడగొట్టినా ఆనాడు – అణ్ణ
పడగొట్టుతాను యీనాడు
పాశుపతమున్నాది సూడు – అణ్ణ
పీసు పీసు శేస్తా – నేడూ
అన్న మాటకి సైఁ అంటాం
యూమ్మంటు చెయ్యెత్తి జై అంటాం
జై కృష్ణా .... జై కృష్ణా

పాట 9

రచన : శ్రీ ఆరుద్ర
పాడినవారు : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పిరికిమందు తాగి ఊరు నిదరోయింది
గురక పెడుతూ మా వాడ నిదరోయింది
పిచ్చిగాలీ నువ్వు అరవకే
వెర్రి నేలా గోడు పెట్టవే
ఊరుకో - ఊరుకో - ఊరుకో

కండగల మంచోళ్ళు కాలిపోతే పోనీ
గాలిలో తమ్ముళ్ళు కలిసిపోతే పోనీ
కన్నీరుగా ఏరు పారకే
నీ హోరుతో మమ్మల్ని లేపకే

మిన్ను విరిగి క్రింద పడనీ మాకేం - ?
మన్ను కుతకుతలాడిపోనీ మాకేం ?
సూరీడా - ఇక నువ్వు పొడవకు
శోధించి మా గుండె తడపకు తడపకు

— నటవర్గం —

కృష్ణంరాజు, మురళీమోహన్, రావు గోపాలరావు, కాంతారావు

గీత, శోభ, జాన్సీ, హలం, లక్ష్మీదేవి, సుమంగళి

అల్లు రామలింగయ్య, సారథి, రమణమూర్తి, ప్రసాద్‌బాబు


చిరంజీవి, భానుచందర్, విజయభాస్కర్, శ్రీరాజ్

ఆర్. ఎస్. రాజు, వంగా అప్పారావు, అర్జునబాబు

సాంకేతిక నిపుణులు

సమర్పణ - కృష్ణంరాజు
రచన - ముళ్ళపూడి వెంకటరమణ
ఫొటోగ్రఫీ - బాలూమహేంద్ర
సంగీతం - కె.వి. మహదేవన్
ఎడిటింగ్ - మందపాటి రామచంద్రయ్య
ఆర్ట్ - భాస్కరరాజు
రూప కల్పన - జయకృష్ణ
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ - ఎమ్. రామారావు, డి. ఎస్. రాజు
స్టిల్స్ - శ్రీ. శ్యామలరావు నృత్యాలు - రాజు, శేషు
దుస్తులు కొండయ్య, సూర్యారావు
పాటలు - ఆరుద్ర, కొసరాజు
నేపథ్య గాయకులు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, జి. ఆనంద్
ఎమ్. రామారావు, పి. శైలజ
అసోసియేట్ డైరెక్టర్స్ - కె. ఎ. లక్ష్మీనారాయణ, పి. వి. రాజు
అసిస్టెంట్ డైరెక్టర్ - వల్లూరు రవి
ప్రొడక్షన్ మేనేజర్స్ - యోగానంద్, రామచంద్రరావు, శంకరరెడ్డి
పబ్లిసిటి ఇన్‌ఛార్జి - మోహన్‌కుమార్ పబ్లిసిటీ డిజైన్స్ - గంగాధర్
ఆఫీస్ మేనేజర్స్ - పి. సుబ్రహ్మణ్యం బి. ఏ., శివాజీరాజు
మేకప్ - సుబ్బారావు, భాస్కర్
అవుట్‌డోర్ యూనిట్ - శారదా ఎంటర్‌ప్రైసెస్
ప్రింటింగ్ & ప్రాసెసింగ్ - ప్రసాద్ కలర్ లాబ్

నిర్మాత : జయకృష్ణ విడుదల : లక్ష్మీ ఫిలిమ్స్


మనవూరి పాండవులు
దర్శకుడు
బాపు